అయ్యప్ప స్వామి ఆలయంలో
ప్రత్యేక పూజలు

పూజలో పాల్గొన్న లక్ష్మణ్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు

ఎర్రగడ్డ, డిసెంబర్ 25: బోరబండ డివిజన్ సైట్-2 కాలనీలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ 16వ వార్షికోత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం ఆలయంలో గణపతి హోమం, 108 కళశాలతో రుద్రాభిషేకం, మహా అన్న ప్రసాదం, మహా పడిపూజ తదితర కార్యక్రమాలు కొనసాగాయి. నేటి(గురువారం)తో ఈ ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రత్యేక పూజలో లక్ష్మణ్ గౌడ్‌తో పాటు కమిటీ సభ్యులు బాలకృష్ణ, విజయకుమార్, తివారి, సత్యనారాయణ, సోమేష్, సురేష్ గోవింద్, శ్రీను, మధు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచి..వాజ్‌పేయి

కాటేదాన్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో నివాళులర్పిస్తున్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 25: దేశాభివృద్ధికి బాటలు పరిచి, ప్రపంచానికి భారత్ శక్తిని చూపిన మహనీయుడు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తోకల శ్రీనివాస్‌రెడ్డి అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, వెంకటరమణాగుప్తా, నవారు మురళీధర్‌రెడ్డి, తలారి చిన్న, ఎన్.జగన్, వల్లూరి శ్రీనివాస్, ఎల్.వి.రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, మోహన్, అనిల్‌రెడ్డి, నందు, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌గూడలో...

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నందకిశోర్, తదితరులు

అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ చౌరస్తాలో అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నమోనీ మల్లేష్‌యాదవ్, నల్లింగ్ రమేష్, రాచూరి రాజశేఖర్, జయానంద్‌రెడ్డి, కృష్ణ, హరినాథ్, జగన్, శంకర్, ముత్యంరెడ్డి, శ్రీశైలం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ పట్టణంలో ..

శంషాబాద్ రూరల్: భారత మాజీ ప్రధాన మంత్రి అటల్‌బిహార్ వాజ్‌పేయి జయంతిని శంషాబాద్ పట్టణంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నందకిశోర్ ఆధ్వర్యంలో దవాఖానలో రోగులకు పండ్లు ఇతర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయుడుగా కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌రాజ్, ప్రశాంత్,రమేష్,శ్రీను,శ్రావణ్, గోపి,యాదగిరి, సాయి తదితరలు పాల్గొన్నారు.

హైదర్‌గూడ చౌరస్తాలో అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బేగంపేట్, డిసెంబర్ 25: బేగంపేట్ డివిజన్‌లో ట్రాఫిక్ పోలీసులు విధిస్తున్న ఆంక్షల వల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని చిరు వ్యాపారులు పేర్కొన్నారు. ఇబ్బందుల నుంచి విముక్తి కలిగించాలని కోరారు. ఈ మేరకు చిరు వ్యాపారులంతా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన బుధవారం వారితో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిశారు.

వారు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. పోలీసు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కృష్ణారావు హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

నాడు నాటిన మొక్కలు ఏపుగా పెరిగిన దృశ్యం

నార్సింగి నుంచి జన్వాడ చౌరస్తా వరకు రోడ్డు మీడియన్‌లో ఏర్పాటు చేసిన బోర్డులకు అడ్డంగా ఉన్నాయంటూ చెట్లను నరికివేసిన దృశ్యం

పచ్చని చెట్లపై..గొడ్డలి వేటు

- బోర్డులకు అడ్డంగా ఉన్నాయంటూ వేలాది చెట్ల నరికివేత
- ప్రైవేటు కంపెనీలకు సెంట్రల్ మీడియన్‌ను కట్టబెట్టిన మున్సిపల్,ఆర్‌అండ్‌బీ శాఖలు
- చెట్ల తొలగింపులపై నోరుమెదపని మున్సిపాలిటీ అధికారులు
- మండిపడుతున్న స్థానిక ప్రజలు

పచ్చని చెట్లను నరికివేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నార్సింగి నుంచి జన్వాడ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన వేలాది లాలీపాప్ బోర్డులకు అడ్డంగా ఉన్నాయంటూ వందలాది చెట్లను రాత్రిపూట అడ్డంగా నరికివేయడంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మణికొండ, డిసెంబర్ 25: నాడు ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా బీఆర్ఎస్ సర్కారు లక్షలాది మొక్కలు నాటి హరితవనాలను ఆవిష్కరిస్తే...నేడు అవి అడ్డుగా ఉన్నాయంటూ కొంతమంది అడ్డంగా నరికివేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. అవి ఏపుగా పెరిగి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు వాటిని పబ్లిక్‌సిటీ బోర్డులకు అడ్డుగా వస్తున్నాయంటూ ఆకుపచ్చని చెట్ల తలలను నరికివేస్తున్నారు.

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో దాదాపు ఆరు కిలోమీటర్ల పొడవునా వేలాది చెట్లను అడ్డంగా నరికివేశారు. రేడియల్ రోడ్డు మీడియన్‌లో గతంలో దాదాపు రూ.3కోట్ల నిధులతో అప్పటి బీఆర్ఎస్ సర్కారు హయాంలో వేలాది మొక్కలను నాటి, మీడియన్ అభివృద్ధి చేసింది. ప్రస్తుతం ఆ ప్రాంతాలన్ని పబ్లిక్‌సిటీ బోర్డుల ఏర్పాటు కోసం మున్సిపాలిటీలు, ఆర్‌అండ్‌బీ శాఖలు ప్రైవేటు వ్యక్తులు జేబులు నింపుకునేందుకు నిబంధనలను సృష్టించి అప్పగించింది. దీంతో అడ్డుగా ఉన్న చెట్లను అడ్డంగా నరికివేసి పబ్లిక్‌సిటీ బోర్డులు కన్పించేలా చేస్తున్నారు.

ఇవన్నీ మున్సిపాలిటీ అధికారులకు తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితులు నార్సింగి మున్సిపాలిటీలో చోటుచేసుకోవడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ప్రజల సొమ్ముతో అభివృద్ధి పర్చిన మీడియన్‌ను ప్రైవేటు పబ్లిక్‌సిటీ కంపెనీలకు కేటాయించి..హరితవనాలను అడ్డంగా నరివేస్తుండటంతో అధికారులు నిర్లక్ష్యం కారణంగానే రోడ్డు మధ్యలో ఏపుగా పెరిగిన చెట్లను ఎక్కడికక్కడా నరికి పడేశారు. నాడు హరితహారమే లక్ష్యంగా పనిచేసిన సర్కారు పనితీరుకు ఇప్పుడు పూర్తి విరుద్ధంగా పెంచిన చెట్లను నరికివేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల ఆరోగ్యాల కన్నా కొంతమంది స్వార్థప్రయోజనాల కోసమే

ఆటో కార్మికుల
సమస్యలు పరిష్కరించాలి

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 25: ఆరాంఘర్ చౌరస్తాలో ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌పోర్ట్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్రకుమార్ కోరారు. ఈ మేరకు సీఐటీయూ రాజేంద్రనగర్ మండల యూనియన్ కార్యదర్శి కాలే రాజు ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ ఆరాంఘర్ నుంచి మెహిదీపట్నం బస్టాప్ రోడ్డులో చాలా సంవత్సరాల కాలం నుంచి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆటో కార్మికులు ఈ మధ్య కాలంలో ఆరాంఘర్ చౌరస్తాలో పబ్లిక్ రద్దీ పెరగడంతో ఆటోలు ఆపడం ఇబ్బందికరంగా మారిందన్నారు. చౌరస్తాలో పిల్లర్ నెంబర్ 319-320 మధ్యలో ఖాళీ స్థలం ఉందని అక్కడ వివిధ ప్రాంతాలకు సంబంధించిన గుర్తు తెలియని వ్యక్తుల టూ వీలర్ వాహనాలు పార్కు చేసి వారాల తరబడి వదిలి వేస్తున్నాన్నారు. ఈ స్థలాన్ని ఆటో కార్మికులకు కేటాయిస్తే వారు ఆటోలు నిలుపుకునేందుకు ఎంతో వీలుగా ఉంటుందని విన్నవించామన్నారు. ఇదే విషయాన్ని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ, సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమిషనర్ల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కార్మికులంతా కలిసికట్టుగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆరాంఘర్ యూనియన్ నాయకులు ఇమ్రాన్, శ్రీను, లతీఫ్, రజాక్, భాషా, నారాయణ, మూర్తినాయక్, ఈశ్వర్, రమేష్ తదితరులున్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు ఆటో కార్మికుల సమస్యలపై వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు, కార్మికులు

బీసీ రిజర్వేషన్ల కోసం
రాజ్యాంగ సవరణ చేయాలి

కాచిగూడ, డిసెంబర్ 25 : జనాభా దామాషా ప్రకారం కేంద్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో బీసీ, కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుమారస్వామి మాట్లాడుతూ.. బీసీ సమస్యల సాధనకు వేలాది మందితో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, కులగణన చేసే విధంగా బీజేపీ మంత్రులు, సీనియర్ నాయకులందరూ ప్రధానిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

క్షమాపణ, దయాగుణం అలవర్చుకోవాలి

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు... చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

బంజారాహిల్స్,డిసెంబర్ 25: ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలో క్రిస్మస్ వేడుకలు బుధవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచే అన్ని చర్చిల్లో క్రీస్తు రాకను స్వాగతిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎమ్మెల్యే కాలనీ షరోన్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.
- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 8లోని సెయింట్ అల్ఫోన్సస్ చర్చిలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. భక్తిగీతాలు, నాటికలు ప్రదర్శించారు.
- జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని పలు చర్చిల్లో క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనలు నిర్వహించారు. కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పటేల్‌నగర్‌లోని చర్చిలో ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.

కమనీయం... క్రిస్మస్ సంబురాలు...

హిమాయత్‌నగర్: క్రిస్టమస్ పండుగ సందర్భంగా నారాయణగూడలోని బాప్టిస్టు చర్చి, రాంకోఠిలోని సీఎస్ఐ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు కనుల పండుగగా జరిగాయి. బాపిస్టు చర్చి సీనియర్ పాస్టర్ రెవరెండ్ శామ్యూల్ ప్రసంగిస్తూ ప్రతి పౌరుడు యేసు మార్గంలో నడుస్తూ శాంతి, ప్రేమతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

శాంతికి ప్రతీక.. క్రిస్మస్

వెంగళరావునగర్ :శాంతికి ప్రతి రూపం ఏసుక్రీస్తు అని..ఏసు ప్రభువు చూపిన ప్రేమ కరుణ అందరికీ ఆదర్శనీయమని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. రహ్మత్ నగర్ చౌరస్తా వద్ద బాప్టిస్ట్ చర్చి మాజీ ప్రెసిడెంట్ ఇవాంజలిస్ట్ మాచర్ల పీటర్ పాల్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు రవి శేఖర్ హాజరై కేక్ ను కట్ చేసి చిన్నారులకు,పెద్దలకు పంచి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

మత సామరస్యాన్ని చాటిన క్రిస్మస్ సంబురాలు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఖైరతాబాద్ ఎల్ఈఎఫ్ చర్చిలో క్రీస్తు సందేశాన్ని వినిపిస్తున్న బ్రదర్ జాన్

ఎర్రగడ్డ: బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో క్రిస్మస్ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు.

- బోరబండ స్వరాజ్‌నగర్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు బీఆర్ఎస్ నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్‌ను కట్ చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు ఎన్.విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ సంబురాలకు హాజరైన డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేద క్రైస్తవులకు కానుకలను అందజేసిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు రమేష్‌యాదవ్, బొట్టుశివ, ఏడీ మధు, లడ్డు, యూసుఫ్, వసీమ్, సుధాకర్, మేరీ, రహ్మత్, చంద్రకళ, రజియా, స్వాతి, ధర్మ, అబ్బు, ఖలీల్, ఇర్ఫాన్, జమీర్, బాషా, వినోద్ నంబియార్ పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి: ప్రతి ఒక్కరూ క్షమాపణ, దయాగుణాన్ని అలవర్చుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ హెలోమ్ గ్రేస్ గాస్పెస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా దైవ సందేశం వినిపించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్రీకాంత్, పాల్ దేవరాజ్, కస్తూరి ప్రసన్న, ఎస్.సోలమన్, రాజేష్, దివాకర్, జాన్సీ, విష్ణు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా ఉండాలి

శంషాబాద్ రూరల్: శంషాబాద్ పట్టణంలోని వివిధ చర్చిలలో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచ దేశాలు శాంతియుతంగా ఉండాలని సూచించారు.

- శంషాబాద్ మున్సిపాలిటీలోని మిషన్ కాంపౌండ్, సిద్ధాంతి, కొత్వాల్‌గూడ, సిద్దేశ్వరకాలనీ, పాతశంషాబాద్ పట్టణంలోని వివిధ కాలనీలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మిషన్ కాంపౌండ్ చర్చిలో జరిగిన వేడుకలలో చైర్మన్ జీపీ స్టీఫెన్, కుమార్, ఉదయ్,పాల్సన్ అల్భట్,సంజేయ్‌యాదవ్, విక్రమం, యాదయ్యగౌడ్, నజీరోధీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.
- శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్, పెద్దషాపూర్, చౌదర్‌గూడ,కవ్వగూడ,కాచారం,రాయన్నగూడ,జూకల్ గ్రామాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



ఫిలింనగర్‌లోని పటేల్ నగర్ చర్చిలో క్రిస్టమస్ వేడుకల్లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

దుర్గానగర్‌లో హెలోమ్ గ్రేస్ గాస్పెస్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

క్రిస్మస్ వేడుకలు

ఖైరతాబాద్: క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఖైరతాబాద్‌లోని లేమెన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ చర్చిలో బ్రదన్ జాన్, జాషువా, అబ్రహంలు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు భక్తి గీతాలు ఆలపించారు.

- నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాటు చేసిన వింటర్ ఉత్సవ్ మేళాలలో క్రిస్మస్ సందర్భంగా సందర్శకులు పోటెత్తారు. దీంతో నిర్వాహకులు శాంతాక్లాజ్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

ఎమ్మెల్యే కాలనీ షరోన్ చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న క్రైస్తవ మతపెద్దలు

వింటర్ ఉత్సవ్ మేళాలో బహుమతులు అందజేస్తున్న నిర్వాహకుడు